నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 26, నవంబర్ 2023 పేజీలు: 04

## ఎన్నికల ప్రచారంలో బాలరాజన్నకు అడుగడుగునా బ్రహ్మరథం



2

# గెలుపెవరిది?

## పాలకుర్తి బరిలో ఎర్రబెల్లి వర్సెస్ యశస్వినిరెడ్డి




పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 25:

**తెలంగాణా రాష్ట్రంలో** ఎన్నికల పోరు హెూరా హెూరీగా సాగుతుంది. అన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. అయితే ఈ సారి దిగ్గజ నేతలకు కూడా టెన్షన్ తప్పటం లేదు. ప్రస్తుతం మంత్రి ఎర్రబెల్లి ప్రాతినిధ్యం వహించిన పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల పరిస్థితి హాట్ హాట్‌గా మారింది. నియోజక వర్గాల పునర్విభజనలో చెన్నూరు నుంచి ఏర్పడిన పాలకుర్తి... జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ఒకటి. మహబూబాబాద్ జిల్లాలో కూడా కొంత విస్తరించింది. రెండున్నర లక్షల మంది పైగా ఉన్న ఓటర్లలో గణనీయంగా ఉన్న కొత్త ఓటర్లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయిం చే అవకాశం ఉంది.

బీఆర్ఎస్ సిట్టింగు సభ్యులు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియో జకవర్గం నుంచి నాల్గోసారి విజయం కోసం పోటీ పడుతుండగా, కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశ స్విని రెడ్డి, బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి, మరో 12 మంది అభ్యర్థులు పోటీ ఇస్తున్నారు. ము ఖ్యంగా పాలకుర్తిలో ద్విముఖ పోరు కొనసాగుతుం ది. పాలకుర్తికి తాను చేసిన అభివృద్ధిని చూసి తనను మళ్ళీ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ దయాకర్ రావు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయితే స్థానికంగా దయాకర్ రావు అనుచరుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నట్టుగా, వారంతా దయాకర్ రావుపై తీవ్ర అసహ నంతో ఉన్నట్టు చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ అభ్య ర్థి యశస్విని రెడ్డి నియోజవర్గంలో తన ప్రచారాన్ని ఉధృతం చేశారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇప్పటికే ఒక రౌండ్ ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభలో ప్రసంగించారు. మిగతా 2లో..




# మార్పు కావాలి, ఇందిరమ్మ రాజ్యం రావాలి

- అచ్చంపేట ప్రజలారా ఆత్మగౌరవం కాపాడండి
- ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..
- గత 26 ఏళ్లుగా వంశీకృష్ణ మీ ఆస్తి కోసం రాలేదు, ప్రజాసేవకే అంకితమయ్యాను
- ఒక్క ఓటు వేయమని అడుగుతున్నాను ఆలోచించండి
- పోలింగ్ బూత్‌కి వెళ్ళి హస్తం గుర్తుకి వోటు వేస్తే చాలు





ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, నవంబర్ 25:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ మోస పోయారని ప్రస్తుతం రానున్న ఎన్నికల సందర్భంగా ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోసం మార్పు రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట నియోజక వర్గంలోని లింగాల పట్టణంలో రోడ్ షో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వంశీకృష్ణకు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా డా.వంశీకృష్ణ మాట్లాడు తూ.. హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తాంమాన్నరు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలం గాణ ఇచ్చిన కాంగ్రెస్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లాగా హామీ ఇచ్చి తుంగ లోకి తొక్కే పార్టీ కాంగ్రెస్‌ది కాదన్నారు. దళిత సీఎం, మూడెకరాల భూమి, దళిత బంధు, యువకులకు ఉపాధి కల్పన, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా 2లో..

# మార్పు కావాలి, ఇందిరమ్మ రాజ్యం రావాలి







(మొదటిపేజీ తరువాయి..)

ఇలా అన్ని మోసం చేసింది సీఎం కేసిఆర్ అని విమర్శల అస్త్రం చేశారు. కలలు కన్న తెలంగాణను పదేళ్లలో సాధించుకోలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలే ఎలా ఉంటుందో మీరే చూస్తారని ఈ సందర్భంగా తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజల ధనాన్ని గుంజుకుని మోసం చేసిందన్నారు. రేషన్ కార్డు ఇవ్వలేనోడు, సన్నబియ్యం పెడుతా అంటే ఎవరు నమ్ముతారు కేసిఆర్ అన్నాడు. కొత్త పెన్షన్లు ఇవ్వలేనోడు రూ.5000 ఇస్తా అంటే ఎవరు నమ్ముతారు కేసిఆర్ అన్నాడు. గ్రామాల్లో ఒక్క ఇల్లు కట్టించలేనోడు, అందరికీ ఇల్లు ఇస్తా అంటే ఎవరు నమ్ముతారన్నారు 9 ఏళ్ళ నుండి రూ.1150/- గ్యాస్ ఇచ్చిన వాళ్ళు ఈ సారి గెలిస్తే 400/- కే ఇస్తారు అంట ఎవరు నమ్ముతారని అన్నాడు హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అన్నాడు. బి ఆర్ ఎస్ పార్టీ లాగా హామీ ఇచ్చి తుంగలోకి తొక్కే ప్రభుత్వం కాంగ్రెస్ ది కాదన్నారు. కలలు కన్న తెలంగాణను పదేళ్లలో సాధించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తాను అని ప్రజలకు భరోసా ఇచ్చాడు. మాట ఇచ్చామంటే తప్పకుండా నెరవేర్చుకుంటు ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణాలో ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి కాంగ్రెస్ తల్లి కానుక లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తుందన్నారు. హస్తం గుర్తుకే మన ఓటు వేసి వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పోలింగ్ తేది: నవంబర్ 30, న నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు వందలాదిగా పాల్గొన్నారు.









## గెలుపెవరిది?

(మొదటిపేజీ తరువాయి..)

తాజాగా ప్రియాంకా గాంధీ బహిరంగ సభలో మాట్లాడి పాల కుర్తి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులూ గత ఎనిమిది నెలలుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సిట్టింగు సభ్యునిపై వ్యతిరేకత, ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తనకు కలసి వస్తాయని యశస్విని రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనూ అమలవ్వాలంటే తనకు ఒక అవకాశం ఇవ్వాలని బీజేపీ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి కోరుతున్నారు. అయితే ఇక్కడ ద్విముఖ పోరు ఎర్రబెల్లి వర్సెస్ యశస్విని రెడ్డి హెూరాహెూరీగా కొనసాగుతుంది.

## ఎన్నికల ప్రచారంలో బాలరాజన్నకు
# అడుగడుగునా బ్రహ్మారథం

- రంగాపూర్, దర్గాతండా గ్రామాలలో పూలవర్షం కురిపిస్తూ, ఘన స్వాగతం
- మహిళల బతుకమ్మ, ఆటపాటలు, యువకుల డ్యాన్సులు
- గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అశేష ప్రజాదరణ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 25:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అచ్చంపేట మండల పరిధిలోని దర్గాతండా, రంగాపూర్ గ్రామాలకు ప్రచారానికి వెళ్లిన అచ్చంపేట అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు కు ఆయా గ్రామాల ప్రజలు పూలవర్షం కురిపిస్తూ, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తానంటున్న ఆరు గ్యారంటీలు ప్రజలు నమ్మి మోసపోవద్దని, 60 సంవత్సరాలలో చేయని అభివృద్ధి ఈ ఆరు గ్యారంటీలతో ఏం చేస్తారని ప్రశ్నించారు. ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుందామని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అచ్చంపేట గడ్డపై హ్యాట్రిక్ విజయం సాధించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, ఎంపీపీ శాంతాబాయి లోక్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసి రామ్ నాయక్, స్థానిక నాయకులు, ప్రజాపతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.









# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించం

- జిల్లాలో నేటి వరకు రూ.2కోట్ల 90లక్షల మద్యం పట్టివేత
- జిల్లా వ్యాప్తంగా 488 కేసులు నమోదు
- నిబంధనలు అతిక్రమించిన మోతి వైన్ షాప్ సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 25:** నాగర్ కర్నూల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మద్యం అక్రమ రవాణా, విక్రయాలు, గంజాయి తరలింపు, గుడుంబా తయారీ, తరలింపు, విక్రయాలపై పటిష్టనిగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల గడువు తర్వాత చట్ట ప్రకారం ఉల్లంఘించే మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తూ, నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలకు పూనుకోవాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, గుడుంబాను అరికట్టేందుకు వ్యూవహాత్మకంగా జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోందన్నారు. ఇందుకోసం జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గలలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, జిల్లా ఎక్సైజ్ శాఖ, పోలీసులు సమన్వయంతో ఇప్పటివరకు రూ. 2 కోట్ల 90 లక్షల విలువచేసే మద్యాన్ని సాధీనం చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎన్నికల నిబంధనలు అతిక్రమించి మద్యం తరలింపు కారణమైన మోతి వైన్ షాపును సీజ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్రమంగా తరలించిన మద్యాన్ని రికవరీ చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 2 వేల లీటర్ల మద్యాన్ని పట్టుకున్నామన్నారు. దాని విలువ సుమారు రూ.2 కోట్ల 90 లక్షలు ఉంటుందన్నారు. గుడుండా, అక్రమ మద్యం, గంజాయి రవాణాపై కూడా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 75 వేల 451 గుడుంబాను స్వాధీనం చేసుకొని 488 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అందులో 275 కేసులు గుడుంబాకు సంబంధించినవి కాగా 189 కేసులు అక్రమ మద్యం తరలించే వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బ్రాందీషాపుల్లో మద్యం అమ్మకాలపై అధికారులు దృష్టి సారించలేని అన్నారు. ప్రతీరోజు క్లోజింగ్ స్టాక్ రిజిస్టర్ చెక్ చేస్తూనే, అలాగే ఎస్ఎస్‌టీ టీంల పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. రాజకీయ పార్టీలకు మద్యం పెద్దఎత్తున వెళ్లకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంతున్నమని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, బిల్లు పుస్తకాలు వినియోగించని షాపుల యాజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అక్రమ మద్యాన్ని పూర్తిగా నివారించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాత్రి 10 గంటల వరకు గడువు ఉల్లంఘించే మద్యం దుకాణాలపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో ఎవరైనా మద్యం దుకాణదారులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే



ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు 9391151946 సమాచారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

## ఎక్సైజ్ శాఖ అధికారులకు పట్టుబడ్డ

# మద్యం, నల్లబెల్లం, పట్టిక

- బాధితులు పరారీలో ఉన్నారని సిఐ కృష్ణయ్య వెల్లడి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ నవంబర్ 25:** ఎక్సైజ్ శాఖ అధికారులు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గంలోని సుడిగాలి పర్యటన చేస్తూ అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై చాకచక్యంగా దాడులు చేస్తూ, గుడుంబా సారాను నియంత్రించడంలో అధికారులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం పదరా మండల పరిధిలోని ఇప్పలపల్లి గానుగపెంట గ్రామాలలో ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా 27 లీటర్ల క్వార్టర్స్, 26 లీటర్ బీర్స్, 30 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పట్టిక, ఐదు లీటర్ల సారా పట్టుబడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణయ్య తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరిపై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటామని, భారీగా నిల్వ ఉంచిన పట్టుబడిన వారిని త్వరలో తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు బాలరాజ్, సతీష్ కుమార్, సిబ్బంది ఆంజనేయులు, బాలయ్య, ఉష, అసిఫ్, నవీన్ లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 25:** పట్టణ కేంద్రం లోని 11వ వార్డుకు చెందిన మహిళలు బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పట్టణ కేంద్రం లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం లో 11వార్డ్ అధ్యక్షుడు జంజిరాల మనోహర్ అధ్యక్షతన,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో 11వ వార్డు పరిధిలోని మహిళలు బీఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 11వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు మండల లత, జంజిరాల సరస్వతి, మోతే భాగ్యమ్మ, రెడ్డబోయిన రజిత, సంధ్య, కొండబత్తుల మధురమ్మ, దనమ్మ, జాన్సీ, సరిత, వినీత, సునీత, తాటి శంకరమ్మ, అఫ్రోజ్, చిదిరాల సోమక్క, జిల్ల సోమక్క, పున్నం సరిత, వడ్డేపల్లి ఎల్లమ్మ, చింతల లావణ్య, కొండబత్తుల లక్ష్మీ, బుదారపు రాజేశ్వరి, కర్ణ, శంకరబోయిన యాకమ్మ ఉన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పైండ్ల వెంకటయ్య పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటేసి బాలరాజ్ అన్నను గెలిపించుకోవాలి

- బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాల మహానాడు,మాల మానాడు డివిజన్ అధ్యక్షుడు బిసమల్ల ఆనంద్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 25:**

ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కు మద్దతిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని పార్టీ సీనియర్ నాయకుడు, మలమాలడు డివిజన్ అధ్యక్షుడు బిసమల్ల ఆనంద్ అన్నారు. శనివారం అమ్రాబాద్, పదర మండలాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడప తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజును అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. అమ్రాబాద్, ఈదుల బావి, పదరా, జంగం రెడ్డిపల్లి, కర్మలోంపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పంబలి మల్లేష్, నిరంజన్, ఆనంద్, వెంకటేష్, మంతటి వెంకటరమణ, రవి, మన్యశ్రీనులతో పాటు తదితరులు పాల్గొన్నారు.









# ప్రచార హోరు..

- కారు గుర్తుకు ఓటేద్దాం..
- గులాబీ జెండా ఎగురవేద్దాం..

**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి దాస శ్రీధర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 25**

ఎన్నికల ప్రచారంలో భాగంగా, అమ్రాబాద్ మండలంలోని దోమల పెంటలో శనివారం ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అభివృద్ధి, బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని గ్రామ సర్పంచ్ శారద, డిప్యూటీ సర్పంచ్ కటకం మహేష్ అన్నారు. ప్రతి గడపగడపకు తెరువుకుంటూ ఉదయం నుంచి రాత్రి వరకు పార్టీ సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ మ్యానిఫెస్టోలో ఉన్న అభివృద్ధి పథకాల గురించి వివరించారు. పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజును ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. కారు గుర్తుకే మా ఓటు అని ప్రజలే తెలపడం సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

- ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్
- నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి-దాస శ్రీధర్( నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 25**

ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని అన్ని గ్రామాలు, పల్లెలు, తండాలలో గడప గడపకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామంలో శనివారం నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది గ్రామాల్లో ప్రచారం ఉధృతం చేశారు.



ఉదయం నుంచి రాత్రి వరకు బ్యాలెట్ నమూనా చూపిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు మహేందర్ గౌడ్, పుల్లయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసింది, మహిళా సంక్షేమం కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వితంతువు, ఒంటరి మహిళలకు పింఛన్లు, వంటి వివిధ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందని వారు ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామ అధ్యక్షుడు పోలం సతీష్, యూత్ అధ్యక్షులు కొండపల్లి మల్లేష్ మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని, అభివృద్ధి చేసే నాయకులనే గెలిపించాలని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజును భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రవి, షమ్మీ, జహీర్, మల్లేష్,యాదగిరి, రాము ,వెంకటేష్,రాజు, హరి, శివ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



